# మెదక్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా

## ఎమ్మెల్యే రోహిత్ రావు





రామయంపేట మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అన్నిటిని నెరవేరుస్తానని ప్రతి సమస్యను పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచే బాధ్యత నాది అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు. రామాయంపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 129 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో చేయని అభివృద్ధి 9 నెలల లోపే చేసి చూపించామని మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుందని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ తప్పకుండా నెరవేరుస్తామని మాటలలో కాకుండా అభివృద్ధిని చేతలలో చేసి చూపిస్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజనీకుమారి, టి పి సి సి కార్యదర్శి మాజీ ఎంపీపీ రమేష్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు దేమే యాదగిరి, చిలుక గంగాధర్, , లక్ష్మాపూర్ మాజీ ఎంపీటీసీ నాగులు, నాయకులు వెంకు గారి శ్రీధర్ రెడ్డి.బైరం కుమార్, పోచమ్మల అశ్విని, చింతల స్వామి అల్లాడి వెంకటి చింతల నరేష్ వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు





రామయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో ఎస్సీ కమిటీ హాల్ లో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మెదక్ జిల్లా వారి సహకారంతో నిరుద్యోగ ఎస్సీ మహిళలకు సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ టైలరింగ్ కింద రెండు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనాపూర్ గ్రామాన్ని గత ప్రభుత్వ పాలకులు పది సంవత్సరాలు పరిపాలించిన అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. అదే మన కాంగ్రెస్ ప్రభుత్వంవచ్చి 8 నెలలు కావస్తున్న గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చేసుకొని ముందుకు నడుస్తున్నామని తెలిపారు.అలాగే న్యాక్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం లో మహిళలు రెండు నెలల పాటు శిక్షణ తీసుకొని కుట్టు మిషన్లను ఉచితంగా మహిళలు పొందవచ్చని ఆయన అన్నారు. కోనాపూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఇచ్చిన హామీ ప్రకారం త్వరలో తాను ఏర్పాటు చేస్తానని ఆయన అన్నారు. త్వరలో కోనాపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుందామని ఆయన తెలియపరచారు.అదేవిధంగా మండల పరిధిలోని ప్రగతి ధర్మారం గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ కింద ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో టి పి సి సి కార్యదర్శ చౌదరి సుప్రభాత్ రావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ దేమే యాదగిరి గంగాధర్ దేవుని రాజు ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయలక్ష్మి,కోనాపూర్ విద్యాసాగర్,సొసైటీ డైరెక్టర్ మామిడి సిద్ధ రాములు, చింతల స్వామి అల్లాడి వెంకట్ మాసాయిపేట మల్లేశం బైరం కుమార్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆకుల రమేష్ నియామకం



రామాయపేట మేజర్ న్యూస్ : గతంలో ఏబీవీపీ బాగా ప్రముఖ్ గా కొన్ని సంవత్సరాలుగా విద్యారంగ సమస్యలపై ఎనలేని కృషి చేసి అలాగే తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ నాయకునిగా ఎన్నో జైలు శిక్షలు అనుభవించి,అలాగే భారతీయ జనతా యువమోర్చ ఉమ్మడి రామయంపేట మండల అధ్యక్షునిగా ప్రజా సమస్యల పైన నిరంతరం పనిచేసి బిజెపి నిజాంపేట మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసి నేడు బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ఎన్నుకోవడం జరిగిందన్నారు. భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నా యొక్క నియమకానికి కృషిచేసిన బిజెపి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డంశ్రీనివాస్, కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్తన్న,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు సిహెచ్ శ్రీనివాస్, ఎంఎల్ఎన్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు వెల్మల సిద్ధరాములు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల శ్రీనివాస్ గౌడ్,జిల్లా ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వెలుముల రమేష్,సీనియర్ నాయకులకు బిజెపి జిల్లా రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# 3.5టన్నుల రేషన్ బియ్యం పట్టివేత



అల్లాదుర్గం, మేజర్‌న్యూస్: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని అల్లాదుర్గం పోలీసులు పట్టకున్నారు. ఎస్సై ప్రవీణ్‌రెడ్డి తన సిబ్బందితో బుధవారం మధ్యాహ్నం ఐబీ చౌరస్తాలో వాహనాల్ని తనిఖీ చేస్తుండగా.. అదే సమయంలో జోగిపేట వైపు నుంచి వస్తున్న బోలెరో వాహనాన్ని ఆపి తనిఖీలు చేయగా అందులో రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. పూర్తిగా పరిశీలించగా పటాన్‌చెరు నుంచి పిట్లం ప్రాంతానికి 3.5 టన్నుల బియ్యాన్ని తరలిస్తున్నట్లు తేలింది. దీంతో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని బియ్యాన్ని పెద్ద శంకరంపేటలోని రేషన్ గోదాంకి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఘనంగా ప్రతిభ ఎకో పెండ్లి గణేశా నిమజ్జనం



జిన్నారం మేజర్ న్యూస్:మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన ఎకో ఫ్రెండ్లీ గణేశా కు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధమైన రీతిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్, అధ్యాపక బృందం సునీల్ కుమార్, మానస, సౌందర్య, శోభారాణి, అరుణ, శైలజ, మమత విద్యార్థి బృందం పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా భారతి నగర్ డివిజన్ లో కొలువుదీరిన గణనాథులను సందర్శించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి .ఎం.ఐ.జి కాలనీ %దీ% పార్క్ఓల్డ్ ఎం.ఐ.జి వారు ఏర్పాటు చేసిన గణేష్ మండపలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం పాల్గొన్నారు.

# ఈజిఎస్ పనులపై త్వరలో పర్యవేక్షణ



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధిహామీ పథకంలోని పనులపై ఈ నెల 18 నుండి 15 రోజులు పాటు కేంద్ర జనరల్ ఆడిటింగ్ బృందం పర్యవేక్షణ చేయనున్నట్లు సీనియర్ ఆడిటర్ మాలకొండయ్య తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్, ఈజిఎస్ సిబ్బంది, గ్రామకార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో చేపట్టిన ఈజిఎస్ పనులతో పాటు పంచాయితీరాజ్ సీసీ రోడ్లపై కేంద్ర బృందం పరిశీలిన చేసి ప్రభుత్వానికి నివేదిక అందిస్తుందని, సిబ్బంది అందుబాటులో ఉండి సహకరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా, ఆడిటింగ్ సిబ్బంది శ్రీనివాస్, వంశీక్రిష్ణ. ముజీద్మానూర్‌అలీ, ఎపీఓలు మహిపాల్రెడ్డి, నవాజుద్దిన్, టీఎలు తదితరులున్నారు.

# ఉపాధ్యాయులకు సన్మానం






రామచంద్రపురం మేజర్ న్యూస్ : క్లాస్‌మేట్ క్లబ్ ద్వారా ఉపాధ్యాయులు సత్కరించారు ఆర్ సి పురం, పటాన్‌చెరు, అమీన్‌పూర్, జిన్నారం, గుమ్మడిదల మండలాలకు చెందిన 45 మంది ఉపాధ్యాయులను ఈరోజు పురంలోని క్లాస్‌మేట్ క్లబ్ ద్వారా సత్కరించారు. ఈ జాబితాలో మండలాల్లోని వివిధ పాఠశాలల విద్యాసంస్థల అధినేతలు, ఉపాధ్యాయులు ఉన్నారు. క్లాస్‌మేట్ క్లబ్, భెల్ ఆర్‌సి పురం అధ్యక్షుడు శ్రీ జయ ప్రకాష్ ఉపాధ్యాయులకు మరియు విద్యా సంస్థలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు శ్రీ బచ్చుకృష్ణ, బచ్చు శ్రీధర్, శ్రీ మణికంఠ, శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ చంద్రశేఖర్, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి శ్రీ పీపీ రాథోడ్ - ఎంఈవో పటాన్చెరు, శ్రీమతి జెమినీ కుమారి-ఎంఈవో ఆర్సీ పురం, శ్రీ రామ్ ప్రసాద్ - ప్రిన్సిపాల్ తెలంగాణ మోడల్ స్కూల్, వెలిమెల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సత్కరించిన ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ క్లాస్‌మేట్ క్లబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వెలిమెల తెలంగాణ మోడల్ స్కూల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ శ్రీమతి శ్వేత క్లబ్ కార్యకలాపాలపై క్లుప్తంగా వివరించారు. అవార్డు గ్రహీతలను క్లాస్‌మేట్ క్లబ్ శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించింది.



# ప్రయాణానికి అడ్డంకులు

**సమస్యను పరిష్కరించాలని స్థానికుల విజ్ఞప్తి**





జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ అవుటర్ రింగ్ సర్వీస్ రోడ్డులో భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి పక్కనే ఉన్న ఫుట్పాత్ పై పడ్డాయి. ప్రమాదవశాత్తు ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కొండ చరియలు ఫుట్పాత్ పై అడ్డంగా పడడంతో వాటిపై నడిచే బాటసారులకు రాత్రి సమయంలో అడ్డంకులుగా మారాయని స్థానికులు వాపోతున్నారు. అదేవిధంగా ఫుట్పాత్ల పక్కన ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని మార్నింగ్ వాకర్స్ కోరుతున్నారు.తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి తగు విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నేడు మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని గురువారం మున్సిపల్ తాత్కాలిక కార్యాలయ సమావేశ మందిరంలో చైర్ పర్సన్ కోలన్ రోజా బాల్ రెడ్డి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు కమిషనర్ మంగతాయారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశ ఎజెండా అంశాలతో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆయా శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

# అనాధ పిల్లలకి అండగా నిలిచిన యువజన సంఘాల నాయకులు

రామయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో అనాధలైన ఇద్దరు ఆడపిల్లలకు యువజన సంఘాల నాయకులు అండగా నిలిచారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రానికి చెందిన చెర్వీరాల శ్రీనివాస్ ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తుండగా కరోనా సమయంలో అతని భార్యచనిపోవడం జరిగింది.గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల శ్రీనివాస్ మరణించడంతో అతని ఇద్దరు కుమార్తెలు అనాధగా మారడంతో గ్రామ యువజన సంఘాల నాయకులు ముందుకు వచ్చి అనాధలుగా ఉన్న ఆడపిల్లలకు దాతల సహకారంతో 63,500 రూపాయలను అందించారు. తల్లిదండ్రులు కోల్పోయిన వారికి ఎవరైనా ఆర్థిక సాయం చేసే వారు ముందుకు రావాలని వారికి ఉన్నత చదువులు చదువుకునేలా ఎవరైనా దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలోగ్రామ యువజన



సంఘాల నాయకులు సిద్ధరామరెడ్డి,జిపి స్వామి, చల్మేటి శివప్రసాద్, బట్ట మహేష్, వడ్ల నాగరాజు, గెరిగంటి బాబు,మధు,గడ్డం రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక మండపం వద్ద గణపతి హెూమం

రామాయపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ వినాయక మండపం వద్ద గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి ఆధ్వర్యంలో మహా గణపతి హెూమం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ నడిబొడ్డున లోక కళ్యాణార్థం వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా గణపతి హెూమం నిర్వహించామన్నారు.దీని యొక్క ఫలితం గ్రామ ప్రజలందరూ అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా పండాలని ఆ విగ్నేశ్వర స్వామిని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు రంజిత్ గౌడ్,నాయిని లక్ష్మణ్,నవీన్ రెడ్డి, చల్మేటి నవీన్, వినయ్ గౌడ్, నవీన్ గౌడ్, వెల్దుర్తి వెంకటేష్



గౌడ్,శ్రీకాంత్ గౌడ్,గుండు శ్రీకాంత్,శనగపల్లి తిరుపతి, బట్ట మహేష్, మావురం రాజు, ఫాజిల్, సిద్ధిక్,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా గణేష్ మండలి సేవలో ఎస్ఐ విజయ్ కుమార్

కంగ్టి మేజర్ న్యూస్:కంగ్టి మండలంలో శ్రీ కృష్ణ గణేష్ మండలి ఆధ్వర్యంలో వారు ప్రతిష్టించిన గణనాథుడుని మంగళవారం దర్శించుకున్న ఎస్ ఐ విజయ్ కుమార్ అనంతరం ఆయన గణనాథుడి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.శ్రీ కృష్ణ గణేష్ మండలి సభ్యులు ఎస్సై విజయ్ కుమార్ కి ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతాలు పాటించాలి కులమతాలు బేధాలు లేకుండా ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఉండాలని అలాగే చుట్టుపక్కల వాళ్లకు ఎటువంటి భంగం కలవకుండా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, శ్రీకృష్ణ గణేష్ మండలి సభ్యులు,సుంకే



వార్ భూదేవి బాలాజీ, ఎస్.సంజీవ్ కుమార్, ఎస్.అజయ్ కుమార్, మచ్చురి సాయి, జ్ఞానేశ్వర్, పెద్ద ఎత్తున బాక్తులు పాల్గొన్నారు.

# పోచమ్మ బస్తి సమస్యలు పరిష్కరించండి మహాప్రభో

**రోడ్లు బాగుచేసి, తాగునీరు అందించాలి అధికారులకు విజ్ఞప్తి చేసిన యువజన నాయకుడు ఇమ్రాన్**

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డ్ పోచమ్మ బస్తీ సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని స్థానిక యువజన నాయకుడు ఎండి ఇమ్రాన్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బస్తీలో నెలకొన్న సమస్యలను స్వయంగా పరిశీలించి మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్న పోచమ్మ బస్తీలో మాత్రం సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయని వాపోయారు. సమస్యల పరిష్కారంలో మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ఆ దిశగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా బస్తీలో కొన్నేళ్లుగా రోడ్లు గుంతల మయంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు మిషన్ భగీరథ నీరు ప్రజలకు అందలేదని వాపోయారు.ఇప్పటికైనా అభివృద్ధికి కృషి చేయాలని బస్తీ ప్రజల



తరపున ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు నవీన్ రెడ్డి, బస్తీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం : ఐసిడిఎస్ సుప్రవైజర్ కృష్ణవేణి

రేగోడు సూర్య- మేజర్ న్యూస్: మంచి పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం అని ఐసిడిఎస్ సుప్రవైజర్ కృష్ణవేణి అన్నారు. బుధవారం రేగోడు అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి బాలింతలు, గర్భిణీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మ, కళావతి, భూమమ్మ, బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

